# తెలంగాణా గురుకుల విద్యాలయాల సంస్థ,

**గగన్ విహార్, 4వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్** - 500 001

## 2016-17 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రకటన

**ప్రకటన సంఖ్య. 1/సి1-2/2016.** **తేది:01 -03-2016**

ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించు లక్ష్యంతో తెలంగాణా గురుకుల విద్యాలయాల సంస్థ స్థాపించబడినది. ఈ సంస్థచే నిర్వహించబడుతున్న అన్ని పాఠశాలలలో **ఇంగ్లీషు మీడియంలో** బోధన ఉంటుంది. ఈ సంస్థచే నిర్వహించబడుతున్న 35 సాధారణ, 12 మైనారిటీ గురుకుల పాఠశాలల్లో, రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెలంగాణా గురుకుల బాలుర పాఠశాల, సర్వేల్ నల్లగొండ జిల్లా తో సహా 2016-17 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి లో ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను చేర్చుకోడానికి **తేది.24-04-2016** నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో **ఉదయం.11.00 గం. లనుండి మధ్యాహ్నము గం. 1.00 వరకు** ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ప్రవేశ పరీక్ష 4వ తరగతి స్థాయిలో తెలుగు/ఉర్దూ/ఇంగ్లీషు మీడియంలో ఉంటుంది.

**ప్రవేశానికి అర్హత:-**

1. **వయస్సు:-** ఓ.సి, బి.సి (O.C, B.C.) కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2005 మరియు 31-08-2007 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి., యస్.టి (SC,ST) కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2003 మరియు 31-08-2007 మధ్య పుట్టి ఉండాలి.
2. సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవధికంగా 2014-15 & 2015-16 విద్యాసంవత్సరాలు చదివి ఉండాలి. **2015-16 విద్యాసంవత్సరం లో 4వ తరగతి చదువుతూ ఉండాలి.**
3. జిల్లాలోని **సాధారణ గురుకుల పాఠశాలల్లో** ప్రవేశానికి ఆ జిల్లా లోని **గ్రామీణప్రాంత పాఠశాలల్లో చదువుతూ ఉండాలి**. యస్.సి. మరియు యస్.టి కేటగిరి వారు పట్టణ ప్రాంతంలో చదువుతున్న వారు కూడా అర్హులే. హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలకు చెందిన సాధారణ గురుకుల పాఠశాలలకు మరియు అన్ని మైనారిటీ పాఠశాలలకు పట్టణ ప్రాంతంలో చదువుతున్న వారు కూడా అర్హులే.
4. **ఆదాయ పరిమితి:-** 2015-16 సంవత్సరానికి విద్యార్థుల తల్లి,తండ్రుల/సంరక్షకుల సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1,50,000/-, పట్టణ ప్రాంతంలో రూ.2,00,000/- మించి ఉండరాదు. సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు.
5. **దరఖాస్తు** :- దరఖాస్తు చేయడానికి ముందుగా పూర్తివివరాలతో కూడిన సమాచార పత్రం కొరకు www.tresidential.cgg.gov.in లేదా **http://www.tsrjdc.cgg.gov.in** ను చూడగలరు.
6. **దరఖాస్తు చేయు విధానము:-** అభ్యర్థులు పై అర్హతలు పరిశీలించుకొని సంతృప్తి చెందిన తరువాత ది. **04-03-2016** నుండి తేదీ **31-03-2016** వరకు ఆన్ లైన్ లో రూ.50/- చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాల కొరకు ఫోను నంబర్ **9866302539 ను** సంప్రదించగలరు.

సం/-బి.శేషు కుమారి

కార్యదర్శి